# AKKINENI NAGESWARA RAO COLLEGE

GUDIVADA – 521 301

## College Activities Report

## Organized By: Department of Library Science

# Importance of Library



**Date: 14-02-2020**
**Venue: Central Library**
**Participating Students: PG & Degree Students**

Libraries play a crucial role in society by providing access to information, resources, and educational opportunities. Their importance can be highlighted through several key aspects:

**Access to Information:** Libraries offer a vast range of books, journals, and digital resources that support research, learning, and personal growth. They are vital for people seeking knowledge and staying informed.

**Educational Support:** Libraries serve as educational hubs, offering programs, workshops, and resources that support students of all ages. They provide a conducive environment for studying and learning.

**Community Engagement:** Libraries are community centers that host events, discussions, and activities. They foster a sense of community, encourage cultural exchange, and provide a space for social interaction.

**Equity and Inclusion:** By providing free access to information and resources, libraries promote equity and inclusion. They ensure that everyone, regardless of economic status, has the opportunity to learn and grow.

**Preservation of Knowledge:** Libraries play a crucial role in preserving historical documents, cultural artifacts, and literary works, ensuring that knowledge is maintained and accessible for future generations.

# AKKINENI NAGESWARA RAO COLLEGE

**GUDIVADA – 521 301**

## College Activities Report

## Organized By: Department of Library Science

# PRESS CLIPPINGS

## మహనీయుల జీవిత చరిత్రలు మార్గదర్శకాలు




ధార్మికోపన్యాసం చేస్తున్న సత్యనారాయణ

గుడివాడ, ఫిబ్రవరి 15 (ప్రభ న్యూస్): తరగతి పుస్తకాలతో పాటు జీవిత చరిత్రలు చదివితే జ్ఞానంతో పాటు జీవితాన్ని మార్గనిర్దేశం చేస్తాయని రాష్ట్ర ఐపిఎస్ కిల్లాడ సత్యానారాయణ అన్నారు. శనివారం అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో డాక్టర్ వెలగ వెంకటప్పయ్య జీవిత విశేషాలపై ధార్మిక ఉపన్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఐపిఎస్ కిల్లాడ సత్యనారాయణ పాల్గొని విద్యార్ధులకు గ్రంధాలయ వనరులు, విద్యార్ధులకు పఠనాశక్తి నిరంతర ప్రయత్నాలు అనే అంశంపై ధారిక ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పర్వతనేని నాగేశ్వరరావు, డైరెక్టర్ పి.జె.ఎస్. కుమార్, ప్రిన్సిపాల్ ఉప్పలపాటి సూర్యకుమార్, పావులూరి శ్రీనివాసరావు, బి.పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

**PRABHA NEWS**

# AKKINENI NAGESWARA RAO COLLEGE

**GUDIVADA – 521 301**

## College Activities Report

## Organized By: Department of Library Science

### తలదించుకుని శ్రద్ధగా చదివితే.. తలఎత్తుకొని జీవించేలా చేసేది పుస్తకమే

**గుడివాడ(రాజేంద్రనగర్), ఫిబ్రవరి 15 :** దినచర్యలో ఒక గంట తలదించుకుని శ్రద్ధగా చదివితే జీవితాంతం తలఎత్తుకొని జీవించేలా సాయపడేది పుస్తకం అన్నారు. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కిల్లాడ సత్యనారాయణ అన్నారు. అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో గ్రంథాలయాల విభాగాల ఆధ్వర్యంలో డాక్టర్ వెలగా వెంకటప్పయ్య ధార్మిక ఉపన్యాసం శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సత్యనారాయణ గ్రంథాలయ వనరులు-విద్యార్థుల పఠనాశక్తి నిరంతర ప్రయత్నాలు అనే అంశంపై మాట్లాడుతూ కష్టం అనిపించినా.. విద్యలో వెనుకంజ వేయకుండా ముందుకు సాగితే భవిష్యత్ మీ సొంతం అవుతుందన్నారు. తరగతి పుస్తకాలతో పాటు మహానుభావుల జీవిత చరిత్రలు

● ఐజీ సత్యనారాయణ




సమవేశంలో మాట్లాడుతున్న ఐజీ సత్యన్నారాయణ

కూడా చదవానలని, మనకు మంచి దిశా నిర్దేశం చేస్తాయన్నారు. పలురకాల పుస్తకాలు చదివితే అవి మంచి అభిరుచుల్ని నేర్పుతాయన్నారు. జీవితంలో మనం చేసే ప్రయత్నాల్లో పొరపాట్లు దొర్లినా భయపడకుండా చేసుకుంటూ పోతే విజయం సొంతం అవుతుందన్నారు. ఎండోమెంట్ నిర్వాహకుడు పావులూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వెలగా వెంకటప్పయ్య జీవిత విశేషాలు వివరించారు. ప్రిన్సిపాల్ ఉప్పలపాటి సూర్యకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు పర్వతనేని నాగేశ్వరారవు, అడ్వయిజర్ డాక్టర్ ఎస్.శంకర్, గ్రంథాలయ అధికారి బి.ఎస్.ఎస్.పద్మజ, జి.తారాకుమారి, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎన్.కృష్ణమోహన్, డాక్టర్ కె.జానకీదేవి, డైరెక్టర్ పి.జె.ఎస్.కుమార్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శివనాథ్, అక్కినేని కళాపీఠం కన్వీనర్ డాక్టర్ జి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**Andhra Jvothi**

### నిత్యం కొత్త విషయాలను నేర్చుకోవాలి

**గుడివాడ, న్యూస్‌టుడే :** విద్యార్థులు దినచర్యలో భాగంగా రోజు ఒక గంట తలదించుకుని కూర్చుని శ్రద్ధతో చదివితే జీవితాంతం తలెత్తుకు తిరిగేలా చేసేదే పుస్తకమని ఏపీ ఐజీపీ కిల్లాడి సత్యనారాయణ పేర్కొన్నారు. ఏఎన్నార్ కళాశాల గ్రంథాలయ విభాగాల ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ వెలగా వెంకటప్పయ్య ధార్మిక ఉపన్యాస కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ వనరులు, విద్యార్థులకు పఠనాసక్తి నిరంతర ప్రయత్నాలు అనే అంశంపై ఆయన ధార్మిక ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థి దశ అంతా నేర్చుకునే ప్రయత్నంలో ఉండాలని, యంత్రంలాగా కాకుండా ఎప్పుడు కొత్తవిషయాలను చేర్చుకోవాలని కోరారు. అనంతరం సత్యనారాయణను సత్కరించారు. ప్రిన్సిపల్ యు. సూర్యకుమార్, పావులూరి శ్రీనివాసరావు, డాక్టర్ శంకర్, కళాశాల అధ్యక్షుడు పర్వతనేని నాగేశ్వరరావు, పీజీ గ్రంథాలయాధికారిణి బీఎస్ఎస్ పద్మజ, కళాశాల డైరెక్టర్ పీజేఎస్‌కుమార్‌వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. కృష్ణమోహన్, డాక్టర్ కె. జానకీదేవి, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ ఎం. శివనాథ్, తదితరులు పాల్గొన్నారు.

**EENADU**